రాజ్యం - సామాజిక న్యాయం - హక్కుల ఉద్యమం

# ఓపిడిఆర్ లో సంఘర్షణ - పునర్నిర్మాణం

ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్
ఆర్గనైజేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్ (ఓపిడిఆర్)

రాజ్యం - సామాజిక న్యాయం - హక్కుల ఉద్యమం

# ఓపిడిఆర్ లో సంఘర్షణ - పునర్నిర్మాణం

ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్

ఆర్గనైజేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్ (ఓపిడిఆర్)

*State - Social Justice - Rights Movement*

Struggle in OPDR - Restructure of OPDR

# రాజ్యం – సామాజిక న్యాయం – హక్కుల ఉద్యమం

# ఓపిడిఆర్‌లో సంఘర్షణ – పునర్నిర్మాణం


ఓపిడిఆర్ ప్రచురణ

ప్రచురణ కాలం : జూన్, 2013

ప్రచురణ సంఖ్య : 52



ప్రతులకు :

1) **సి భాస్కరరావు,** ప్రధాన కార్యదర్శి, ఓపిడిఆర్
ప్లాట్ నం : 46, విష్ణుపురం కాలనీ, **పోరంకి**, కృష్ణా జిల్లా, 521137
మొబైల్ : 9492230198
ఇ మెయిల్ : cbrao1945@gmail.com

2) **చావలి సుధాకరరావు,** అధ్యక్షుడు, ఓపిడిఆర్
మరాఠీపాలెం, **ఒంగోలు**, ప్రకాశం జిల్లా
మొబైల్ : 9949656528
ఇ మెయిల్ : chavalisudhakararao@gmail.com

3) **ఎం శ్రీనివాసులు,** ఉపాధ్యక్షుడు, ఓపిడిఆర్
శివబాలయోగినగర్, **ముదిరెడ్డిపల్లి** పోస్టు,
వయా హిందూపురం, అనంతపురం జిల్లా
మొబైల్ : 9440045002
ఇ మెయిల్ : srinivasulu.opdr@gmail.com



ప్రింటింగ్ :
శ్రీశ్రీ ప్రింటర్స్
విజయవాడ – 520 002,
సెల్ : 9490634849

వెల : రూ.50

# ముందుమాట

ఆంధ్రప్రదేశ్‌లో పౌరప్రజాస్వామ్యహక్కుల కోసం 1971 – 73 సంవత్సరాలలో పెద్ద ఉద్యమం సాగింది. అదే కాలంలో ఆ ఉద్యమపరంగా రెండు దృక్పథాలు సమాంతరంగా సాగాయి. 1. హక్కుల ఉద్యమం ఏ రాజకీయపార్టీ కార్యక్రమాల ప్రచారవేదికగా వుండకూడదు; అన్ని ప్రజాతంత్ర ఉద్యమాలపై, ప్రజలపై ప్రభుత్వ అణచివేతను, ప్రజలపై పాలకవర్గాల దాడులను ఖండించేదిగా వుండాలి. 2. 'సాయుధపోరాట' రాజకీయ ప్రచారవేదికగా హక్కుల ఉద్యమం వుండాలి. అలాంటి పోరాటం చేసేవారిపై నిర్బంధాన్ని ఖండించటం కోసం హక్కుల సంఘం వుండాలి. ఈ రెండు వైఖరులు 1973, డిసెంబరు 23న గుంటూరులో జరిగిన రాష్ట్ర మహాసభలో గొడవపడ్డాయి. అందువలన ఆరోజున ఏ విధమైన హక్కుల సంఘం ఏర్పడలేదు. మొదటి వైఖరి ప్రతినిధిగా 1975లో ఓపిడిఆర్ ఏర్పడింది. కానీ 1980–81నాటి యుసిసిఆర్ఐ(ఎంఎల్) పార్టీ అగ్రనాయకత్వ మడికట్టు అసంగత వైఖరిని ఓపిడిఆర్‌లోని ఒక విభాగం భుజానికెత్తుకోవటం వల్ల ఓపిడిఆర్ చీలికకు గురైంది. సిబిఆర్ నాయకత్వాన గల ఓపిడిఆర్, 1975నాటి వైఖరినే కొనసాగిస్తూ రాష్ట్రంలోనూ, దేశంలోనూ గుర్తింపుపొందింది.

అయితే సంస్థ ఎదుగుదల అనేక కారణాల వల్ల గత 7,8 సంవత్సరాలుగా గిడసబారుతూ వచ్చింది. ఈ పరిస్థితి సంస్థకు మంచిది కాదు అని అర్థం చేసుకొన్న నాయకత్వం సరిదిద్దే కార్యక్రమం ప్రారంభించింది. రాష్ట్ర కమిటీ సభ్యులకు అధ్యయన తరగతులు నిర్వహించి పరిస్థితిని సరిదిద్దాలని నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఓపిడిఆర్ అధ్యయన తరగతులు చివరి సారిగా 2005లో జరిగాయి. మరలా క్లాసులు జరపాలని 2008 నుంచి రాష్ట్ర కమిటి సభ్యులు కొందరు అడుగుతూ ఉన్నారు. 2009 జనవరిలో నిర్వహించాలని ఒక సమావేశంలో నిర్ణయించుకోవటం జరిగింది. కాని సాధ్యపడలేదు. చివరకు ఒపిడిఆర్ స్థాయి సంఘం సభ్యులు పరస్పరం సంప్రదించుకొని 8,9 జనవరి, 2011లో అధ్యయన తరగతులు నిర్వహించాలని నిర్ణయించి రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ తెలియజేశారు.

తరగతులు నాలుగు అంశాలపై జరిగాయి. 1. జ్ఞాన సిద్ధాంతం– టి.యల్.

నారాయణ, 2. చారిత్రక పరిణామ క్రమంలో యూరప్‌లో హక్కుల భావన- వి.హనుమంతరావు. 3. దేశ దేశాల హక్కుల సంఘాల చరిత్ర, ఓపిడిఆర్ ఆచరణ - సి. భాస్కరరావు. 4. న్యాయ తాత్వికత -ఆర్.రాంకుమార్ 5. ఇండియాలో మానవ హక్కుల శాసనాలు -వి.నారాయణ రెడ్డి.

"రాజకీయ భిన్నాభిప్రాయాలను, రాజకీయ ప్రతికూల అభిప్రాయాలను కలిగి ఉండే హక్కు పరిరక్షణకు ఉద్యమాన్ని నిర్మించుట, ఈ ధ్యేయానికి అనుగుణంగా ఉరిశిక్షలను వ్యతిరేకించుట, దానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించుట, అన్న ప్రణాళికా అంశంపై సంస్థ ఆచరణను, కలిగి ఉండాల్సిన వైఖరిని ప్రధానకార్యదర్శి వివరించారు. పాలకవర్గ పార్టీల అప్రజాస్వామిక వ్యవహారాలు అందరికి తెల్సినవే అని సోదాహరణంగా చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలు, మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలు కూడా వాటి మధ్యతలెత్తే భిన్నాభిప్రాయాలను అప్రజాస్వామిక పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవటం సంస్థ కర్తవ్యం 5 కిందకే వస్తుందని వివరించారు. అందువల్లే కొన్ని మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలు, ముఖ్యంగా సి.పి.ఐ(యం.యల్) పి.డబ్ల్యూ /సిపిఐ మావోయిస్టు చేసిన కొన్ని భౌతిక దాడులను ఖండిస్తూ వస్తున్నామని చెప్పారు. ఈ అవగాహలో భాగంగా 2004 గుంటూరు రాష్ట్ర మహాసభ "ప్రతి రాజకీయ పార్టీని అందరూప రాజ్యంగా హక్కుల ఉద్యమ పరిగణించాలని" ఒక ఫార్ములేషన్ రూపొందించిన విషయాన్ని ఉటంకించారు.

ఉరిశిక్ష గురించి మాట్లాడుతూ సోవియట్ యూనియన్‌లో స్టాలిన్‌కాలంలో అమలు చేయబడ్డ అనేకానేక ఉరిశిక్షలు ఓపిడిఆర్ ప్రణాళిక కర్తవ్యాలు 5,6 ప్రకారం హక్కుల ఉద్యమం పరిధిలోకి వస్తాయని, దానిని గురించి ఆలోచించాలని భాస్కరరావు ప్రతిపాదించారు. ఈ రెండు అంశాలపై ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. దానిపై తర్వాత చర్చించుకుందామనుకొన్నాము.

సోవియట్ యూనియన్‌లో స్టాలిన్ కాలంలో అమలు చేయబడిన ఉరిశిక్షలు కూడా హక్కుల ఉద్యమ పరిధిలోకే వస్తాయన్న ప్రధాన కార్యదర్శి సిబిఆర్ అభిప్రాయాన్ని ఆసరా చేసుకొని తరగతుల తర్వాత అతనికి వ్యతిరేకంగా దురభిప్రాయాన్ని సంస్థలోని కొందరు, ఒక నక్సలైటు పార్టీ వారు వ్యాపింపచేశారు.

24, 25 సెప్టెంబరు 2011 హక్కుల ఉద్యమ వజ్రోత్సవ సదస్సును ఒపిడిఆర్, పియుసిఎల్ నిర్వహించాయి. హక్కుల ఉద్యమ వజ్రోత్సవ సభను సమీక్షించే సందర్భంగా అక్టోబరు 2011 లో పి.కోటిరెడ్డి ప్రధానకార్యదర్శి పై శత్రుపూరిత వాగ్దాటితో విరుచుకుపడ్డాడు. 2011కి ముందు 10 సం॥ల పాటు ఇతను నిష్క్రియాపరుడు అన్నది

గమనార్హం. 'విమర్శ'నంతటిని వ్రాతపూర్వకంగా పెడితే తాను వ్రాత పూర్వకంగా సమాధానం వ్రాస్తాను, ప్రశాంతంగా చర్చించుకొందామని సిబిఆర్ ప్రతిపాదించారు. సంస్థ నుండి తమ్ముతాము విడగొట్టుకొనేరోజువరకూ కోట్టిరెడ్డిగానీ, అతడి కొమ్ముకాసిన రాష్ట్ర కమిటి మెజారిటిగాని అందుకు పూనుకోలేదు. 37 సం॥రాల ఓపిడిఆర్ ఆచరణకు వ్యతిరేక దిశలోకి ఓపిడిఆర్‌ను మళ్ళించటానికి నిర్ణయించుకొన్నారని ఈ సందర్భంగా కొంత అర్థమైంది.

27, జూలై 2012న కె.వి.రామిరెడ్డితో వేయించిన కరపత్రం, దాన్ని చర్చించ తలపెట్టిన స్థాయి సంఘం పట్ల రాష్ట్ర కమిటిలోని మెజారిటీ తీసుకున్న వైఖరులను బట్టివారు సంస్థను అంబేద్కర్ వ్యతిరేకతత్వ, యాంత్రిక ఆర్థిక వాదతత్వంలోకి ఈడ్చటానికి, నిర్ణయించుకొన్నారని 25 ఆగస్టు 2012న స్పష్టమైంది. ఆగస్టు సమావేశంలో కోటిరెడ్డి – రామిరెడ్డి – క్రిష్ణయ్య – హనుమంతరావు ముఠా చేసిన దాడిని 29 సెప్టెంబరు సమావేశంలో తిప్పికొట్టిన సిబిఆర్, శ్రీనివాసులు, రాంకుమార్ పత్రాలు వారికి చెమటలు పట్టించాయి. డాక్యుమెంట్లు, అన్ని వ్రాతలు రద్దు చేసుకుందామని నారాయణరెడ్డి ద్వారా రాయభారం నడిపారు. సంస్థ ఐక్యతే పరమావధిగా భావించిన మా నాయకత్వం అందుకు అంగీకరించింది. తన అనారోగ్యం దృష్టిలో వుంచుకొని తన బాధ్యతలను, మహాసభల వరకు, హనుమంతరావు మరియు నారాయణరెడ్డిగార్లకు బదలాయిస్తూ సిబిఆర్ ప్రతిపాదించారు. ఆమోదం పొందింది.

కాని ఈ ముఠా లక్ష్యం సిబిఆర్ కాదనీ ఓపిడిఆర్‌ను శిలాజంగా మార్చటమే లక్ష్యమని 23 డిసెంబరు సమావేశం ప్రారంభంలోనే స్పష్టమైంది. లక్ష్మిపేట పాదయాత్రలోపాల్గొనటం వల్ల అధ్యక్షుడు సుధాకర్ కూడా అధ్యక్ష అర్హతను కోల్పోయాడని గలాటా చేసారు. సమావేశాన్ని సాగనివ్వలేదు. ఏసుగారి అధ్యక్షతన సమావేశం జరగాలన్నారు –సంస్థ పరిరక్షణ కోసం మా నాయకులు అంగీకరించారు. **అయినప్పటికీ రాష్ట్ర మహాసభల్లో తమ వాదనలు చెల్లవని భయపడిన వీరు ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీలో తమకున్న బండ మెజారిటీనుపయోగించుకొని, సంస్థ ప్రణాళికకు విరుద్ధంగా సంస్థ ప్రాథమిక సభ్యత్వం నుంచి కూడా ప్రధాన కార్యదర్శి సి.భాస్కరరావు, అధ్యక్షుడు సుధాకర్‌రావులను తొలగిస్తున్నట్లు డిసెంబరు 23, 2012న తీర్మానం చేశారు.**

ఆ పరిస్థితుల్లో వెనువెంటనే అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సంప్రదించుకొని 23 డిసెంబర్ 2012న ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీని పునర్మిర్మాణం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని 11 జిల్లాలకు – అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విశాఖపట్టణం, శ్రీకాకుళం, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల నుండి

ప్రతినిధులను కల్గివుండి -బాధ్యత వహిస్తూ రాష్ట్రంలోను, సిడిఆర్‌ఓలో భాగంగా ఇతర రాష్ట్రాల్లోనూ మా ఓపిడిఆర్ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

కోటిరెడ్డి - రామిరెడ్డి - క్రిష్టయ్య - హనుమంతరావుల విభాగం కూడా ఓపిడిఆర్‌గానే వ్యవహరిస్తూ కొంత గందరగోళం కల్గిస్తోంది. **ఆ సంస్థను యిక నుంచి మేం ఓపిడిఆర్ 2** అనిపిలుస్తాం. ఓపిడిఆర్ 2 వారు ఓపిడిఆర్‌ను చీల్చటమే కాకుండా వ్యక్తిగా సి.భాస్కరరావు యజమానిగా వున్న జనపథం పత్రిక మార్చి 2013 సంచికను చట్ట విరుద్ధంగా ప్రచురించారు. అందులో మా ఓపిడిఆర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పై వివిధ అవాస్తవ, అర్థవాస్తవ ఆరోపణలు కుయుక్తితో చేశారు.

ఈ మొత్తం పరిస్థితిని డాక్యుమెంట్ల ఆధారంగా వివరించటమొక్కటే శాస్త్రీయ పద్ధతి. అధ్యాయం1 లో 'ఓపిడిఆర్2' చేసిన 'ప్రకటన' నిగ్గు తేల్చాం. అధ్యాయం 2లో అన్ని అంతర్గత డాక్యుమెంటులను ముద్రించాము.అధ్యాయం 3లో కులం, దళితులు, అగ్రకులతత్వం, అంబేద్కరు గురించిన వ్యాసాలను జనపథం పాతసంచికలు - **ముట్టడిలో ప్రజాస్వామ్య హక్కులు** పుస్తకం నుండి పునర్ముద్రించాం. 2011-2012లో, వారు ఆరోపించిన విషయాలో సిబిఆర్ చెప్పిన కొత్త విషయం ఒక్కటి మాత్రమే వుందని స్పష్టమవుతుంది. రైతుకూలి సంఘం (ఆం.ప్ర)ను కూడా విమర్శించటమే ఆ కొత్త విషయం. 'ఓపిడిఆర్2' వారికి ఈ విమర్శ మింగుడు పడలేదని ముత్తిరెడ్డి శ్రీరాములుగారి రెండు లేఖలు; రామిరెడ్డి కరపత్రం, పత్రం స్పష్టం చేస్తున్నాయి. భిన్న రాజకీయ అభిప్రాయాలు గలవాళ్ళు సంస్థ ప్రణాళికా ప్రాతిపదికపై ఓపిడిఆర్ లో కలిసి వుంటూ పని చేయాలనే మౌలిక సూత్రాన్ని సిపిఐ(ఎమ్ఎల్) విశ్వం పార్టీ నాయకత్వం విస్మరించటం వలన, ఓపిడిఆర్‌లోని మెజారిటి సభ్యులు 10-15 సంవత్సరాలుగా ఓపిడిఆర్ కార్యక్రమాన్ని దూరంగా వుండలం వల్ల సంస్థకి ఈ విపత్తు సంభవించింది.

అరమరికలు లేకుండా అన్ని విషయాలను ప్రచురించాం. పౌర ప్రజా హక్కుల సంఘాల వారు, అన్ని ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తులు వాస్తవాస్తవాలను అవగాహన చేసుకుంటారని ఓపిడిఆర్ రాష్ట్ర కమిటి ఆశిస్తోంది. అన్ని రంగాల్లో ప్రజాస్వామిక విలువల రక్షణకు, విస్తరణకు, స్థిరీకరణకు, మీ అందరితో కలసి మేం నిర్వహిస్తున్న కృషిని భవిష్యత్‌లో కూడా సాగిస్తామని ఓపిడిఆర్ రాష్ట్ర కమిటి తెలియజేస్తున్నది.

రాష్ట్ర కమిటీ

**ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ సంస్థ**

(ఆంధ్రప్రదేశ్)

# విషయసూచిక

ముందుమాట

**అధ్యాయం - 1** ......................**9**

1. ఓపిడిఆర్ 2. మార్చి 2013 ప్రకటనకు ఓపిడిఆర్ సమాధానం.

**అధ్యాయం - 2** ........................**17**

2. 75 ఏళ్ళ పౌరహక్కుల ఉద్యమం - ఆంధ్రజ్యోతి వ్యాసం - సి. భాస్కర్‌రావు.......**18**
   ఎ) నెహ్రూ నేతృత్వంలో... 24-8-2011
   బి) స్వాతంత్ర్యానంతరం... 26-8-2011
3. రాజకీయార్థిక స్థితి - విప్లవం - ప్రజాతంత్ర స్వేచ్ఛలు - సి. భాస్కర్‌రావు .....**25**
4. చిన్నబ్బాయి మాటే జెర్రిల జన ఘోష - సి. భాస్కర్‌రావు .....**39**
5. లక్ష్మింపేటపై ఓపిడిఆర్ నిజనిర్ధారణ కమిటీ - ఆంధ్రజ్యోతి వార్తలు
   - హంతకదాడులకు అడ్డుకట్ట వేయాలి
   - ప్రభుత్వ వైఫల్యం వల్లే దళితులపై దాడులు
6. లక్ష్మింపేట దళితుల హంతకులకు యావజ్జీవ శిక్ష వేయాలి - ఓపిడిఆర్ కరపత్రం ...**46**
7. భూమిపై ఆధిపత్యమే మూలం, సి భాస్కరరావు,
   ప్రజాస్వామ్యహక్కుల ఉద్యమ కార్యకర్త, ఆంధ్రజ్యోతి వ్యాసం .....**49**
8. 'ము....'కి ఆముదం పూసుకుని జారుడు బండమీద కూర్చున్నవాడు
   ఎక్కడికి జారిపోతాడో...!- కె.వి.రామిరెడ్డి ప్రజాతంత్ర ఉద్యమ కార్యకర్త. ....**51**
9. ఓపిడిఆర్ అధ్యక్షునికి కె.వి.రామిరెడ్డి లేఖ, 04-08-2012,
10. ఓపిడిఆర్ రాష్ట్ర కోశాధికారి కె.వి.రామిరెడ్డికి సంజాయిషీ నోటీసు, 08.08.2012
11. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడికి, ప్రకాశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు
    ఎమ్.వి.కృష్ణయ్య, డి.నాగేశ్వరరావుల లేఖ, 08.08.2012
12. అధ్యక్షుడు సుధాకరరావు, ప్రధాన కార్యదర్శి సి. భాస్కరరావులకు
    కె.వి.రామిరెడ్డి లేఖ 08.08.2012
13. భాస్కరరావుకి ముత్తిరెడ్డి శ్రీరాములు లేఖ, 9-8-2012 ...............**57**
14. కె.వి.రామిరెడ్డికి భాస్కరరావు జవాబు, 9-8-2012
15. ముత్తిరెడ్డి శ్రీరాములుకు భాస్కరరావు జవాబు, 9-8-2012
16. అధ్యక్షులు సుధాకరరావుకి రాష్ట్ర కోశాధికారి రామిరెడ్డి లేఖ, 10.08.2012

17. కమ్యూనిస్టుల వైఖరి మారాలి – సి భాస్కరరావు,
ప్రజాస్వామ్యహక్కుల ఉద్యమ కార్యకర్త, 19-8-2012, ఆంధ్రజ్యోతి ....... **60**
18. 25, 26-08-2012, రాష్ట్ర కమిటీ సమావేశంలో భాస్కరరావు నోట్
19. 29 సెప్టెంబర్ 2012, రాష్ట్ర కమిటీ సమావేశంలో భాస్కరరావు నోట్ ...... **70**
20. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసులు పంచిన పత్రం ...... **98**
21. రాష్ట్ర కమిటీ సభ్యుడు రామకుమార్ పంపిన పత్రం ...... **109**
22. రాష్ట్ర కోశాధికారి రామిరెడ్డి పంచిన పత్రం ............. **117**
23. రాష్ట్ర కమిటి సభ్యుడు ముత్తిరెడ్డి శ్రీరాములు పంచిన పత్రం ............. **120**
24. 29-09-2012 రాష్ట్ర కమిటి తీర్మానం ........ **123**

25. సిపిఐ(ఎంఎల్) నుంచి సిబిఆర్ బహిష్కరణ – ఆంధ్రజ్యోతి వార్త
26. సిబిఆర్ ఓపిడిఆర్‌కు చెందిన నేత మాత్రమే – ఆంధ్రజ్యోతి వార్త.
27. అనధికార రాష్ట్ర కార్యవర్గ తీర్మానం
28. 23-12-2012 రాష్ట్ర కమిటీ సమావేశంలో భాస్కరరావు ప్రవేశపెట్టిన పత్రం ....**126**
29. రాష్ట్ర కమిటీ సమావేశం 23.12.2012– ఆర్గనైజింగ్ కార్యదర్శులు
వి.నారాయణరెడ్డి, వి.హనుమంతరావుగార్లకు రాష్ట్ర ఉపాధ్యక్షులు
ఎం.శ్రీనివాసులు రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాంకుమార్ లేఖ ....**129**
30. ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీ పునర్‌నిర్మాణ ప్రకటన, 23-12-2012 ....**132**
**అధ్యాయం – 3**
**సామాజిక సమస్యలపై వ్యాసాలు 1989-2004** .............**134**
31. రిజర్వేషన్లు –ప్రజాస్వామిక దృష్టి, ము.ప్ర.హ. పేజి.229
32. చుండూరు –సాంఘిక దరహంకారం, ము.ప్ర.హ. పేజి.233
33. అంబేద్కర్, లెనిన్‌ల నుంచి నేర్చుకుందాం, ము.ప్ర.హ. పేజి.250
34. ప్యాపిలిలో ఏం జరిగింది? ము.ప్ర.హ. పేజి.320
35. అందరూపరాజ్యం – 14వ రాష్ట్ర మహాసభ కార్యక్రమాల నివేదిక
(ము.ప్ర.హ. – ముట్టడిలో ప్రజాస్వామ్యహక్కులు పుస్తకం)

## అధ్యాయం – 1

### 1) ఓపిడిఆర్2 ప్రకటన - ఓపిడిఆర్ సమాధానం

"సంస్థకు, ప్రణాళికకు వ్యతిరేంగా అరాచక చర్యలకు పాల్పడిన శ్రీ. చిగురుపాటి భాస్కరరావు, శ్రీ. చావలి సుధాకరరావులను ఓపిడిఆర్ నుండి తొలగింపు –రాష్ట్ర కార్యవర్గ ప్రకటన" అంటూ చట్ట విరుద్ధ జనపథం మార్చి 2013 సంచికలో మేం ఒక ప్రకటన చూసాం. ఆ ప్రకటనకు ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీకి సంబంధం లేదని ముందు స్పష్టం చేస్తున్నాం.

ఓపిడిఆర్ నిబంధనావళిని ఉల్లంఘిస్తూ డిసెంబరు 23, 2012న సి.భాస్కరరావు (సిబిఆర్) చావలి సుధాకర్‌రావు (సుధాకర్)లను సంస్థ ప్రాధమిక సభ్యత్వం నుండి తొలగిస్తూ తీర్మానం చేసిన ముఠాయే (దీనిని మేము ఓపిడిఆర్ 2 అని ఇక ముందు వ్యవహరిస్తాము) ఈ ప్రకటన చేసిందని అభిప్రాయపడుతున్నాం.

ప్రణాళిక, అవగాహనను గత రెండు సంవత్సరాలలో ఎవరు ఉల్లంఘించారు అన్న విషయం ముందు పరిశీలించాలి.

నిబంధనావళిలో "క్రమశిక్షణా చర్యలు" అన్న విభాగంలో ఇలా వుంది: రాష్ట్ర కమిటి సభ్యునిపైన, జిల్లా కమిటీ సభ్యుని పైన లేక ఏ స్థాయి కమిటి సభ్యుని పైన గాని 2/3 వంతు మెజారిటీతోను, సాధారణ సభ్యులపైన సాధారణ మెజారిటీతోను క్రమశిక్షణా చర్యలు తీసుకునే హక్కును రాష్ట్ర కమిటీ కల్గి వుంటుంది. ప్రతి సభ్యుడు క్రమశిక్షణా చర్యపై రాష్ట్ర మహాసభ వరకు లిఖిత పూర్వకంగా అప్పీలు చేసుకోవచ్చు.

దీనిని బట్టి సంస్థ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసే హక్కు రాష్ట్ర మహాసభకు మాత్రమే వుందని స్పష్టం. కాని ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీలోని పార్టి అనుబంధ మెజారిటి ముఠా, సంస్థ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ప్రాథమిక సభ్యత్వంను కూడా రద్దు పరుస్తూ డిసెంబరు 23, 2012 తీర్మానం చేసి నిబంధనావళిని ఉల్లంఘించింది. కనుక వీరికి ఓపిడిఆర్ పేరుతో వ్యవహరించే హక్కు లేదని మేం ప్రకటిస్తున్నాం. అయినప్పటికి వారు వారి పార్టీ ఆసరాతో ఓపిడిఆర్ పేరుతోనే కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంది. కనుక

సిబిఆర్, సుధాకర్, శ్రీనివాసులు నాయకత్వంలో వున్న సంస్థే 1975 నాటి ఓపిడిఆర్‌గా గమనించమని ప్రజాతంత్ర ప్రగతిశీల సంస్థలకు ఓపిడిఆర్ రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది.

ఓపిడిఆర్2 చట్ట విరుద్ధ జనపథంలో జారిచేసిన ప్రకటన లాంటి దాన్నే ఒక డాక్యుమెంటుగా రాష్ట్ర కమిటీ ముందు పెట్టమని, అందరం ఒకే సంస్థలో వున్నప్పుడు పలుసార్లు కోరాం. అందుకు వారు నిరాకరిస్తూ వచ్చారు. ఇప్పుడు వారు చేసిన ప్రకటనలో అంతర్ సంఘర్షణ సందర్భంగా వారేనాడు ప్రస్తావించని విషయాలు కొన్ని, కప్పదాటు వ్రాతలు, అనుమానాలు రేకెత్తించటమే ఉద్దేశంగా మరికొన్ని వున్నాయి. ఓపిడిఆర్2 రాష్ట్ర కార్యవర్గం చేసిన ప్రకటనలోని చాలా ఆరోపణలకు సమాధానాలు మా నాయకులు సిబిఆర్, యం.శ్రీనివాసులు, ఆర్.రాంకుమార్‌ల డాక్యుమెంటులలోనే వున్నాయి. అయినప్పటికి అవసరమైన వరకు ఈ అధ్యాయంలో వారి ఆరోపణల నిగ్గు తేల్చుతాం.

1. “2008లో అనంతపురంలో జరిగిన ఒపిడిఆర్ రాష్ట్ర మహాసభ వేదిక నుండి అసందర్భంగా స్టాలిన్ పై హత్యనేరం అభియోగాలను పేర్కొని వేదికను భాస్కరరావు దుర్వినియోగం చేసారు.” ఒక ఆరోపణ.

ఈ ఆరోపణ వందశాతం అబద్ధం. పూర్తిగా దురుద్దేశ్యపూరితం. ఓపిడిఆర్ శ్రేణులను, కమ్యూనిస్టు శ్రేణులలో అధికభాగాన్ని సిబిఆర్‌కు వ్యతిరేకంగా మరల్చటం కోసం ఈ తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారు.

స్టాలిన్‌పై 2008 అనంతపురం సభలలోనే వేదిక నుండి సిబిఆర్ ప్రచారం చేసి వుంటే ఆ సభలలో వున్న ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎందుకు ప్రశ్నించలేదు? అంతేగాక 2011 అక్టోబరు వరకూ జరిగిన ఓపిడిఆర్ యొక్క ఏ రాష్ట్ర కమిటీ సమావేశంలో కూడా ఈ విషయం గురించి ఏ ఒక్కరూ కనీసం ప్రస్థావన కూడా ఎందుకు చేయలేదు? కనుక వీరి ఆరోపణ అవాస్తవమూ, కుట్రపూరితమైనది.

8,9 జనవరి 2011లో జరిగిన ఓపిడిఆర్ అధ్యయన తరగతులలో స్టాలిన్ కాలంలో సోవియట్ యూనియన్‌లో అమలు చేయబడ్డ ఉరిశిక్షల గురించి సిబిఆర్ సందర్భోచితంగా చర్చించారు. వాటి గురించి ఆలోచించటం హక్కుల ఉద్యమ పరిధిలోకి వస్తుందని ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదన ఉరిశిక్షలను వ్యతిరేకించాలన్న ఓపిడిఆర్ ప్రణాళిక పరిధిలోకి వస్తుందని కూడా ఆయన స్పష్టం చేశాడు (ఆ సందర్భంగా జరిగిన చర్చ అంతా సీడీలో వుంది) అంతర్గత సమావేశాలల్లో కూడా అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నేరమంటున్న వీరు పాశిస్టుల కోవకు చెందరా? ఆలోచించండి.

ఇక్కడ ఓపిడిఆర్2ను ఒక ప్రశ్న అడుగుతున్నాం. సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం

కోసం భిన్న మార్గాలను సూచించిన/ ప్రతిపాదించిన పౌరులను, కమ్యూనిస్టు పార్టీ నాయకులను ఉరితీయాటాన్ని సమర్థిస్తున్నారా? కమ్యూనిస్టు శ్రేణులన్నీ కూడా ఈ అంశాన్ని ఎలాంటి ఉద్వేగాలకూ లోనుకాకుండా గతితార్కిక, చారిత్రక భౌతికవాద కోణాల నుంచి మరలా మరలా అధ్యయనం చేయాలని మేం వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

2. 2011 సెప్టెంబరులో విజయవాడలో జరిగిన భారతదేశ పౌర ప్రజాస్వామ్య హక్కుల వజ్రోత్సవ సదుస్సులో సంస్థ తరపున సి.భాస్కరరావు ప్రవేశపెట్టిన పత్రం రాష్ట్ర కమిటి చర్చించి నిర్ణయించిన అవగాహనకు అనుగుణంగా లేదు. – ఆరోపణ.

రాష్ట్ర కమిటీ చర్చ సారాంశం ఏమిటి? సిబిఆర్ ప్రవేశపెట్టిన పత్రంలోని ఉల్లంఘనలు ఏమిటో వీరు వ్రాయలేదు. బుకాయింపు ద్వారా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. నిజానికి రాష్ట్ర కమిటి సదస్సు అంశాల గురించి ఒక్క ముక్క కూడా చర్చించలేదు.

ఆ విషయంపై జరిగినదిది : సదస్సుని రాష్ట్రంలో వున్న ఇతర మూడు హక్కుల సంఘాలతో కలిసి నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. వాటితో సంప్రదించే బాధ్యతను సిబిఆర్‌కు అప్పగించింది. ఇతర రాష్ట్రాలలోని హక్కుల సంఘాల నేతలను వక్తలుగా పిలిచే బాధ్యత కూడా అతనికే అప్పగించింది. సదస్సు నిర్వహణకోసం హనుమంతరావు కన్వీనర్‌గా, సుధాకర్‌రావు, ఏసు, కోటిరెడ్డిలతో కూడిన ఒక సబ్ కమిటీని రాష్ట్ర కమిటీ నియమించింది. మరుసటి రోజు సబ్‌కమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశం సదస్సు అంశాలను అన్నింటినీ టూకీగా ఖరారు చేసింది. ఓపిడిఆర్ టాపిక్ "చారిత్రక దృక్పథంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, విప్లవం". ఈ టాపిక్‌పై పత్రాన్ని రూపొందించి సదస్సులో ప్రవేశపెట్టాల్సిన బాధ్యత హనుమంతరావుకి ఇవ్వబడింది. అతను ఈ సమావేశానికి రాకపోగా నిర్ణయాన్ని అమలు చేయలేనని తెగేసి చెప్పాడు. కన్వీనర్‌గా వుండటానికి కూడా నిరాకరించాడు. దానితో కన్వీనర్ బాధ్యతను అధ్యక్షుడు సుధాకరరావు స్వీకరించాల్సి వచ్చింది. ఓపిడిఆర్ పత్రం తయారుచేసే బరువు బాధ్యత కూడా సిబిఆర్‌పైనే పడింది. ఆ పత్రంలో సిబిఆర్ టాపిక్‌కి పూర్తి న్యాయం చేశాడు.

అయితే చట్టవిరుద్ధ జనపథంలో, సి.భాస్కరరావు పత్రం నుంచి ఒక విభాగాన్ని ఎత్తివ్రాసి ఎలాంటి వ్యాఖ్య చేయకుండా టక్కరితనంగా వదిలివేశారు. "1919 సోవియట్ రాజ్యాంగం, 1952 చైనా రాజ్యాంగం చాలా ప్రజాస్వామికమైనవే కాక, మానవీయమైనవి. కాని పెద్ద పెద్ద యాజమానుల కోణంలో అవి ప్రజాస్వామ్య వ్యతిరేకమైనవి" అని దానిలోని వాక్యాన్ని చూపించి, చూశారా...చూశారా... పెద్ద సంపద యజమానులకు కూడా సోషలిస్టు

వ్యవస్థలో సర్వహక్కులూ వుండాలనే బూర్జువాధోరణిని భాస్కరరావు చెపుతున్నాడు అంటూ వీరు నోటి మాట ద్వారా తప్పుడు ప్రచారం సాగిస్తూ వున్నారు. ఇది వారి దిగజారుడు వ్యవహారానికి మరొక తార్కాణం. మొత్తం వ్యాసంలో పూసలోదారంలా ఒక దృక్పథాన్ని సిబిఆర్ పొందపరిచాడు : నూతన వ్యవస్థను వ్యతిరేకించే పాతకాలపు శక్తులకు కొన్ని హక్కులను నిరాకరించటం అవసరమూ, ధర్మబద్ధమూ అయినది. పై వ్యాక్యానికి అర్థమిదే. కాని వక్రబుద్ధులకు అన్నీ వక్రంగానే అర్థమవుతాయి.

3. సదస్సు సందర్భంగా 24, 26 ఆగస్టు ఆంధ్రజ్యోతి లో ప్రచురితమైన సిబిఆర్ వ్యాసాలలోని రెండు అంశాలు ఏనాడు చర్చించని విషయాలని మరొక ఆరోపణ.

ఒకటవ విషయం : కాంగ్రెసు పార్టీ వలస కాలంలోనే కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి రాగానే దేశంలో హక్కుల ఉద్యమం మొదట సారి కొండెక్కింది. 1952లో సిపిఐ ఎన్నికలలో పాల్గొనటం ప్రారంభించగానే హక్కుల ఉద్యమం రెండవ సారి కొండెక్కింది. ఇవి అనేక సందర్భాల్లో మాట్లాడుకున్న బేదాభిప్రాయం లేని విషయాలు.

రెండవ విషయం : నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు రాజ్యంలో కూడా పౌరహక్కుల ఉద్యమం వుండాల్సిన అవసరం గురించి అందరు ఆలోచించాలి. దీంట్లో తప్పేంటో ఈ ప్రకటనలో కూడా వారు చెప్పలేదు. సదస్సు సందర్భంగా సిబిఆర్ వ్రాసిన వ్యాసాలు, అతని పత్రంపై ఇప్పటికై సమగ్ర విమర్శ వ్రాయండని ఓపిడిఆర్2 నిలదీస్తున్నాం.

4. ప్రతి రాజకీయ పార్టీ అండ రూప రాజ్యమని సి.భాస్కరరావు చెపుతున్న విషయాన్ని రాష్ట్ర కమిటి ఏనాడు చర్చించలేదు. ఇది మరొక అబద్ధపు ఆరోపణ.

ఈ విషయం గురించి రాష్ట్ర కమిటి సభ్యుడు రాంకుమార్ తన డాక్యుమెంటులో వివరంగా వ్రాసారు. 2004లో గుంటూరులో జరిగిన రాష్ట్ర మహాసభలకు ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీ తరపున ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదిక చివరి పేజిలో ఈ విషయం వ్రాయబడి వుంది. మహాసభ చర్చించి ఆమోదించింది. ఆ సభలో ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరు వున్నారు. ఆనాడు గానీ, ఆ తరువాత జనవరి 2011 వరకు గాని ఓపిడిఆర్2 లోని ఏ ఒక్కరు ఎందుకు ప్రశ్నించలేదు? ఈ విషయం గురించి సిపిఐ(ఎంఎల్) విశ్వం పార్టీ నాయకులు కొందరు, ఓ.పి.డి.ఆర్. కార్యదర్శి సిబిఆర్‌ను 2010 నుండి ప్రశ్నించటం ప్రారంభించారు. 2011 నుంచి ఓపిడిఆర్ లోని కొందరు ప్రశ్నించటం ప్రారంభించారు.

5. విశాఖ జిల్లా చింతపల్లి బాక్సైటు మైనింగ్ విషయం గురించి ఈ విషయమై ఓపిడిఆర్2 వారు వ్రాసింది పచ్చి అబద్ధం. రద్దు అయిన నిజనిర్ధారణ కమిటీలో కోటిరెడ్డి,

నారాయణరెడ్డి, హనుమంతరావు, సుధాకరరావులు సభ్యులు. ఈ కమిటి రద్దుకు కోటిరెడ్డి కారకుడు. ఆ తర్వాత మాత్రమే సిబిఆర్ విడిగా వెళ్ళాడు.

6. లక్ష్మింపేటకు నిజనిర్ధారణ కమిటీగా వెళ్ళిన తర్వాత వచ్చిన కార్యక్రమాలను ముందుకు తీసుకొని పోయే చర్యలు తీసుకోకపోగా సి.భాస్కరరావు, చావలి సుధాకరరావులు అనవసర సిద్ధాంత చర్చలు ప్రారంభించి గందరగోళం సృష్టించారని వారి ప్రకటనలో యింకొక అబద్ధపు ఆరోపణ -

వాస్తవానికి అడుగడుగునా అడ్డు పడింది ఆనాడు ఓపిడిఆర్ రాష్ట్ర కమిటీలో ఉన్న నేటి ఓపిడిఆర్2 కార్యవర్గ సభ్యులే :

శ్రీకాకుళంలో పత్రికా విలేకరుల సమావేశంలో భూపోరాటం, సాంస్కృతిక పోరాటం జమిలిగా సాగాలని సిబిఆర్ చెప్పిన విషయానికి వ్యతిరేకంగా జూన్ 27, 2012 నుంచే వీరు రాష్ట్ర వ్యాపిత ప్రచారం ప్రారంభించారు. జూలై 20, 2012 ఆంధ్రజ్యోతిలో సిబిఆర్ వ్రాసిన వ్యాసంపై రామిరెడ్డి జులై 27న కరపత్రం వేసాడు. సెప్టెంబరు 5న ఢిల్లీలో లక్ష్మింపేట సంఘీభావ కమిటి ధర్నాలో ఓపిడిఆర్ నుంచి ఎవరు పాల్గొనరాదని 26 ఆగస్టు 2012 రాష్ట్ర కమిటీ సమావేశంలో వారి మెజారిటీ తీర్మానం చేసింది. తేదీలు 13-16 అక్టోబరు 2012న లక్ష్మింపేట నుండి శ్రీకాకుళం వరకు జరిగిన పాదయాత్రలో పాల్గొనమని, అప్పుడు సంస్థ వ్యవహారాలకు బాధ్యత వహిస్తున్న, హనుమంతరావు పిలుపునివ్వలేదు. ఆ మేరకు అధ్యక్షుడు సుధాకర్ చేసిన ప్రతిపాదన పట్ల స్పందించలేదు. ఆ 100కి.మీ పాదయాత్రలో పాల్గొన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల గురించి, పాదయాత్ర సమయంలోనే ఇతర సంఘాల నాయకుల దగ్గర కోటిరెడ్డి అపసవ్య వ్యాఖ్యలు చేసాడు. ఈ విషయాలన్ని లక్ష్మింపేట దళితుల ఉద్యమానికి ఓపిడిఆర్2 వారే వ్యతిరేకమని స్పష్టం చేస్తున్నాయి. తరువాత అధ్యాయంలోని డాక్యుమెంట్లు, చివరి అధ్యాయంలోని వ్యాసాలు ఈ సమస్య గురించి ఎవరి కృషి ఏమిటో, ఎవరి వైఖరి ఏమిటో తేటతెల్లం చేస్తాయి.

7. అంబేద్కర్ అంశం : కులం, హిందూమతం, భూమి, దళితులకు రిజర్వేషన్లు వీటి పట్ల అంబేద్కరు వైఖరిని సానుకూలంగా ప్రస్తావిస్తూ సిబిఆర్ తన పేరుతోను, అసితుడు అనే కలం పేరుతోను 1989 నుంచి అనేక వ్యాసాలు వ్రాసాడు. ఎప్పటికప్పుడు జనపథం పత్రిక వాటిని ప్రచురించింది. ఓపిడిఆర్ శ్రేణులందరికి ఆ పత్రిక చేరుతుంది. 2003 సంవత్సరం జనపథం సంచికలో "ప్యాపిలిలో ఏం జరిగింది?" అన్న వ్యాసం చివరి భాగంలో కమ్యూనిస్టుల వైఖరులను సిబిఆర్ గట్టిగానే విమర్శించాడు. అదే వ్యాసంలో కమ్యూనిజం పట్ల అంబేద్కరుకున్న వ్యతిరేకత వల్ల భారత విప్లవానికి నష్టం జరిగిందని కూడా సిబిఆర్ వ్రాసాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1860**

* * *